

రక్తదాన పక్షోత్సవాలు ప్రారంభం

కడప అర్బన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సేవా పక్వాడ్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. రక్తదాన సేవా కార్యక్రమాలు పక్షోత్సవాలు ప్రారంభించారు. ప్రభుత్వ ప్రయివేట్ బ్లడ్ బ్యాంకుల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించారు. వాటిని కంప్యూటర్లలో నమోదు చేశారు. డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఉమామహేశ్వర్ రావు, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్, ప్రసాద్, వైద్య శాఖ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎం హెచ్ఒ మాట్లాడుతూ రక్తదానం అవగాహనలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని పేర్కొన్నారు. రక్తదానం, జాగ్రత్తలు పాటిస్తే హెచ్ఐవి రహిత సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ వి. భాస్కర్ మాట్లాడుతూ హెచ్ఐవి నియంత్రణలో వైద్య శాఖ వివిధ రకాలైన నియంత్రణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమానికి జిల్లా సూపర్‌వైజర్ ప్రసాద్ పాల్గొన్నారు.

కడపపై టిడిపి గురేమిటో!

ఎన్నికల పోరుపై వ్యూహమెలా?
తీవ్ర అసంతృప్తిలో సీనియర్ నేత లక్ష్మిరెడ్డి
ఇదే తీరులో మిగిలిన ఆశావహులు
అసమ్మతి చల్లారితేనే సానుకూలం

ప్రజాశక్తి-కడప ప్రతినిధి

తెలుగుదేశంలో అసమ్మతి సెగలు కక్కుతోంది. కడప అసెంబ్లీ టికెట్ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసులరెడ్డి సతీమణి మాధవీరెడ్డికి లభించింది. ఈమె గెలుపు కోసం ఎలాంటి గురిపెడతారనే అంశం చర్చనీయాంశమైంది. పార్టీ టికెట్ కోసం ప్రయత్నాలు చేసి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా సతీమణిని నియమించుకోవడంలో పట్టు సాధించిన శ్రీనివాసులరెడ్డి ఎన్నికల గెలుపు కోసం ఎలాంటి వ్యూహం అవలంభించనున్నారు.



ఉమాదేవి



మాధవిరెడ్డి

నియోజకవర్గ నేతల మధ్య సఖ్యత అటు ఉంచితే సలసల కాగుతున్నట్లు కనిపిస్తున్న అసమ్మతి, విభేదాల మధ్య ఆయన వ్యూహం పలిస్తుందా.. ఇప్పుడు కడప అసెంబ్లీ తెలుగుదేశం పార్టీలో ఈ చర్చ హాట్ టాపిక్‌గా మారింది.

సఖ్యత సాధ్యమేనా?

టిడిపి అసెంబ్లీ టికెట్ కడప దేశం నేతల మధ్య మరింత అగాధం పెంచింది. ఐదుగురు నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. మాధవి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ లక్ష్మిరెడ్డి కోడలు ఉమాదేవి మధ్య పోరు సాగింది. కడప అసెంబ్లీ బాధ్యతలను మాత్రం మాధవికి అధిష్టానం కట్టబెట్టింది. టికెట్ కోసం పోరాడుతున్న ఉమాదేవి కుటుంబం తీవ్ర అసంతృప్తికి గురైంది. కొంతకాలంగా శ్రీనివాసులరెడ్డి, లక్ష్మిరెడ్డి మధ్య విభేదాలు నెలకొన్నాయి. అసెంబ్లీ టికెట్ వ్యవహారం మరింత అసమ్మతి రగిల్చిందని చెప్పవచ్చు. స్థానికేతరులకు టికెట్ ఇస్తే సహకరించేది లేదని గతంలో చంద్రబాబు వద్ద లక్ష్మిరెడ్డి చెప్పినట్లు తెలిసింది లక్ష్మిరెడ్డి, శ్రీనివాసరెడ్డి మధ్య సర్దుబాటు సాధ్యం ఏమేరకు అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కాగా కడప బరిలో తన కోడలు ఉమాదేవిని పోటీ చేయించాలని ఏడాదిగా లక్ష్మిరెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు.

మైనార్టీల ప్రభావం పైనా అంచనాలు

టికెట్ ఆశించడంతోపాటు, ఇన్‌ఛార్జిగా కొనసాగిన అమీర్‌బాబుకు పదవి తప్పించి మాధవికి ఇచ్చారు. టిక్కెట్ ఆయనకు దాదాపు లేదనే సంకేతం ఇచ్చినట్లు చెప్పవచ్చు. మైనార్టీ నాయకుడికి టికెట్ ఇవ్వని పరిస్థితులు ఏర్పడిన తరుణంలో టిడిపిపై కడప అసెంబ్లీ మైనార్టీల ప్రభావం ఎలా ఉంటుందన్నది అంచనా వేస్తున్నారు. అమీర్‌బాబును పదవి నుంచి తప్పించడం ఆయన వర్గీయుల్లో అసంతృప్తికి కారణమైందని చెప్పవచ్చు. ఆశావహులుగా ఉన్న హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డిలతో అధిష్టానం పిలిచి మాట్లాడలేదన్న అసంతృప్తి వారి అనుచరల్లో ఉన్నట్లు తెలుస్తోంది.

వ్యూహం ఏమిటి?

1994 నుంచి కడప అసెంబ్లీలో మైనార్టీలే విజయం సాధిస్తూ వస్తున్నారు. రాజకీయంగా కడపలో మైనార్టీలే నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. తెలుగుదేశం, కాంగ్రెస్, వైసిపి ఏదైనా మైనార్టీ అభ్యర్థులనే గెలిపిస్తున్నారు. శ్రీనివాసులరెడ్డి కడప అసెంబ్లీపై ఎలాంటి వ్యూహంతో ఉన్నారు. ఇందుకు తోడు ఆయన కడప పార్లమెంట్ అభ్యర్థిగా కూడా కావడంతో అక్కడ పోటీ చేయడం, అదే సమయంలో కడప అసెంబ్లీలో తన సతీమణిని గెలిపించుకోవడం లాంటి వ్యూహం పక్కాగా ఉండాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితులు నేపథ్యంలో కడప అసెంబ్లీపై తెలుగుదేశం వ్యూహం ఏమిటో ముందు ముందు చూడాల్సి ఉంది.

ప్రత్యామ్నాయానికి కసరత్తు

ఖరీఫ్‌లో 57 శాతమే సాగు
3,327 క్వింటాళ్ల విత్తన సరఫరా
వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు

ప్రత్యామ్నాయ పంటల సాగుకు కసరత్తు ఊపందుకుంది. ఈఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జిల్లాకు వరదాయనులైన తుంగభద్ర, శ్రీశైలం జలాశయాల్లో నీటికొరత ఏర్పడింది. ఫలితంగా జిల్లాలోని కెసికెనాల్, బ్రహ్మంసాగర్ ఆయకట్టుకు సాగు నీరు అందని పరిస్థితి ఏర్పడింది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వ ఆదేశాలతో వ్యవసాయశాఖ జిల్లాలోని 432 ఆర్‌బికెల ద్వారా ప్రత్యామ్నాయ పంటల సాగుకు సంబంధించిన 3,327 క్వింటాళ్లను పొజిషనింగ్ చేసింది. ప్రత్యామ్నాయ పంటల సాగు పట్ల ఆసక్తి కలిగిన రైతులు ఆర్‌బికెలను సంప్రదించి పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను సరఫరా చేస్తామని పేర్కొంటున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎ.నాగేశ్వరరావుతో ప్రజాశక్తి ముఖాముఖి...

- ప్రజాశక్తి- కడప ప్రతినిధి



ముఖా ముఖి..

ఖరీఫ్ సాగు విస్తీర్ణమెంత?

2023-24 ఖరీఫ్ సీజన్ 1,99,509 ఎకరాల సాగు విస్తీర్ణాన్ని కలిగి ఉంది. ఈఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆశించిన రీతిలో పంటల సాగుకు అవకాశం లేకుండా పోయింది.

ఖరీఫ్ సాగు వివరాలు తెలపండి?

2023-24 ఖరీఫ్ సీజన్‌లో 1,99,509 ఎకరాల్లో పంటల సాగుకుగానూ 1,08,798 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. ఈలెక్కన 57 శాతం విస్తీర్ణంలో సాగుకు నోచుకుంది. గతేడాది ఇదే సమయానికి 61 శాతం సాగు కావడం గమనార్హం. మిగిలిన సుమారు 90 వేల ఎకరాలను రబీ సీజన్‌లో సాగులోకి వచ్చే అవకాశం ఉంది. ఇందులో భాగంగా రబీ సీజన్ బుడ్డశనగ విత్తనాల ప్రతిపాదనల్లో 35 వేల క్వింటాళ్ల నుంచి 75 వేల క్వింటాళ్లకు పెంచడం జరిగింది.

డ్రైస్పెల్స్ దాఖలాలేమైనా ఉన్నాయా?

వైఎస్ఆర్ కడప జిల్లాను రబీ ఆధారిత జిల్లాగా పరిగణించాలి. దీనికి గత సాగు చరిత్ర వివరాలను పరిశీలిస్తే అర్థమవుతుంది. ప్రస్తుత ఖరీఫ్‌లో రెండు డ్రైస్పెల్స్ ఘటనలున్నాయి. జూన్, ఆగస్టు మాసాల్లో డ్రైస్పెల్స్ చోటుచేసుకోవడంతోనే సాగులో భారీ వ్యత్యాసం చోటుచేసుకుంది.

ప్రత్యామ్నాయ ప్రణాళిక అమలు తీరు తెలపండి?

జిల్లాలో ప్రత్యామ్నాయ ప్రణాళిక కింద మినుములు, పెసలు, జొన్న, అలసంద, ఉలవలు, కందుల విత్తనాలను పంపిణీ చేస్తాం. ఇందులో మినుములు 235 క్వింటాళ్లు, పెసలు 58 కందు లు 72, ఉలవలు 200, కొపి 100 క్వింటాళ్ల చొప్పున పొషజింగ్ ఏర్పాట్లలో నిమగ్నమయ్యాం.

డ్రోన్ టెక్నాలజీ లభ్యత ఎలా ఉంది?

జిల్లాలో మండలానికి ఒకటి చొప్పున డ్రోన్ అందించాల్సి ఉంది. మొదటి విడతలో భాగంగా 30 మందిని గుర్తించడమైంది. ఇందులో 25 డ్రోన్స్ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది.

ఇన్సూరెన్స్ సేవల గురించి చెప్పండి?

గ్రామ ఆధారితంగా వరి, జిల్లా ఆధారితంగా కందులు, జొన్న, మినుములు, ఉల్లి, పసుపు, మండల ఆధారితంగా సాగును బట్టి నిమ్మ, వేరుశనగ, పత్తి పంటలను ఎంపిక చేయడమైంది. సంబంధిత రైతుల తరుపున ప్రభుత్వమే నగదు చెల్లించి ఇన్సూరెన్స్ చేయడం జరుగుతోంది. ప్రకృతి ప్రకోపాల కారణంగా పంట నష్టా లు వాటిల్లినప్పుడు పరిహారం అందించడం జరుగుతుంది.

ఇ-క్రాప్ నమోదు ఎలా ఉంది?

ఇ-క్రాప్ నమోదు వేగవంతంగా సాగుతోంది. ఇప్పటికి 98 శాతం నమోదుతో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో నాలుగో స్థానంలో ఉన్నాం. స్వల్ప వ్యవధిలోనే వంద శాతం లక్ష్యాన్ని చేరుకుంటాం.

కన్సల్టెన్సీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - బద్వేలు



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాదన విజయ్‌కుమార్

స్థానిక సిద్ధవటం రోడ్డు సమీపంలో అగ్నిమాపక కార్యాలయ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కన్సల్టెన్సీ కార్యాలయాన్ని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, డివై ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్నితో కలిసి ఆదివారం ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు అవకాశాలు లేనటువంటి వారి కోసం కన్సల్టెన్సీ కార్యాలయాన్ని ప్రారంభించామని చెప్పారు. 8688 43641 6లో సంప్ర దిస్తే సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తా రన్నారు. నిరుద్యోగ ఉయవత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, కె. శ్రీనివాసులు, కొండయ్య, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి జి. నాగార్జున కన్వీనర్ గురుదేవి కో- కన్వీనర్ నాగేశ్వరి, నాయకులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి తేక్వాండో పోటీలు

కడప అర్బన్ : చిన్నచౌక్‌లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జిల్లా స్థాయి తేక్వాండో పోటీలు నిర్వహిస్తున్నారు. ఆదివారం ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా జిల్లా మేధావి సంఘం అధ్యక్షులు ఎం.వివేకానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో పాల్గొంటున్న చిన్నారులు, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించి మంచి పతకాలు సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టైక్వాండో జిల్లా కార్యదర్శి విజయ భాస్కర్ రెడ్డి, అన్నమయ్య జిల్లా చైర్మన్ రవిశంకర్ రాజు, వైస్ చైర్మన్ బి.సునీల్ మాస్టర్, ఉపాధ్యక్షులు దామోదర్ రాజు, వసీం, గణేష్, పోటీల పర్యవేక్షకులు కొన్ని పాటి వెంకటేష్, రఫీ, కృష్ణవంశీ గౌడ్, మహేష్ బాబు, ఫజిల్ బాషా, రేవంత్ రెడ్డి, తేజస్విని, లోక నితిన్, సాయి యోగేష్ పాల్గొన్నారు. కడప, అన్నమయ్య జిల్లాలోని అనేకమంది క్రీడాకారులు పోటీలో పాల్గొన్నారు. ఇక్కడ విజయం సాధించిన క్రీడాకారులు ఈనెల 24న కోడూరులో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారు.

మంత్రి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి

బద్వేలు : రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మీడియాలో ఉపాధ్యాయులపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని యుటియఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ డిమాండ్ చేశారు. మంత్రి ధర్మాన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆదివారం సాయంత్రం బద్వేలులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని పొగడవని, ఎప్పుడూ నిందిస్తూ ఉంటారని మంత్రి చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ప్రభుత్వం ఏటా వేలకోట్ల రూపాయలు విద్యారంగంపై ఖర్చు చేస్తోందని, దీని వల్ల ప్రభుత్వ విద్యారంగం బలపడితే సంతోషించే వారిలో ఉపాధ్యాయ సంఘాలే ముందుటాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంత డబ్బు ఖర్చు పెట్టినా, విద్యారంగానికి ఎన్ని హంగులు చేకూర్చినా వాస్తవంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో మంత్రి సమాధానం చెప్పాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులను పాఠాలు చెప్పనీయకుండా బోధనేతర పనులు ఎందుకు గుప్పిస్తున్నారో మంత్రి తెలపాలన్నారు. రాష్ట్రంలో 12వేల పైగా ఏకోపాధ్యాయ పాఠశాలలు ఎందుకు ఏర్పడ్డాయో సమాధానం చెప్పాలని తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడటం ద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని బలహీన పరుస్తున్నామనే విషయాన్ని మంత్రి గుర్తించుకోవాలన్నారు.

మట్టి విగ్రహాలు శ్రేయోదాయకం
- కమలాపురం ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి

కడప సిటీ : మట్టి విగ్రహాలు పర్యావరణానికి శ్రేయోదాయకం కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని మురళి హాల్ పక్కన గల ఎంజాయ్ క్రీ పాయింట్ వద్ద ఐస్క్రీమ్ రవి, ఆయన సతీమణి ,23వ డివిజన్ కార్పొరేటర్ తుంగా విజయలక్ష్మి నేతృత్వంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము పదేళ్లుగా మట్టి వినా యక విగ్రహాలను పంపిణీ చేస్తూ వస్తున్నామని చెప్పారు. ప్రజలందరూ పర్యావరణహితం, పర్యావరణ సమతుల్యం కోరుకుంటూ మట్టి విగ్రహాలు తీసుకెళ్లి పూజించాలని తెలిపారు. మట్టి విగ్రహాలు పూజించి నీటిలో నిమజ్జనం చేయడం మన సాంప్రదాయమన్నారు. ఇలా చేయడం ద్వారా ప్రకృతికి ,ప్రజలకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు డివిజన్ శ్రీనివాసులుతోపాటు సందీపు సుబ్బరాయుడు పాల్గొన్నారు



విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి, కార్పొరేటర్ విజయలక్ష్మి

భద్రత ప్రమాణాలు పాటించాలి : విద్యుత్ ఎస్ఇ

ప్రజాశక్తి - కడప



విద్యుత్ ఎస్ఇ ఎస్. రమణ

వినాయక పందిళ్లకు విద్యుత్ లోడును, వాడకడాన్ని బట్టి రుసుములు చెల్లించి తాత్కాలికంగా విద్యుత్ వాడు కోవాలని జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఎస్. రమణ అన్నారు. ఆదివారం విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో వినాయక చవితిని పురస్కరించుకొని వైఎస్ఆర్ ఉమ్మడి జిల్లాల ప్రజల నుద్దేశించి విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వినాయక పందిళ్లకు ఉపయోగించే విద్యుత్ వైర్లను అతుకులు లేకుండా నాణ్యమైన విద్యుత్ ఉపకరణాలు ఉపయోగించాలని తెలియజేశారు. ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. విధిగా విద్యుత్ భద్రతా నియమాలు పాటించాలని తెలియజేశారు. విద్యుత్తు లైన్ల కింద, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద పందిళ్లు ఏర్పాటు చేయకూడదు అని తెలిపారు. సాధ్యమైనంత వరకు పందిళ్లకు ఇనుప పైపులు బదులు కొయ్యలు లేదా ప్లాస్టిక్ పైపులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. డెకరేషన్ లైట్లు కట్టుకోవడానికి ఇనుప పైపులు, కడ్డీలు వాడరాదు అని సూచించారు. వైర్ జాయింట్ల వద్ద విధిగా ఇన్సులేషన్ టేప్‌ను వాడి భద్రతా నియమాలు పాటించాలి అని అన్నారు. భారీ విగ్రహాలు ఊరేగింపులు చేసేటప్పుడు విద్యుత్ లైన్ల వద్ద జాగ్రత్తగా ఉండాలని, అవసరమైతే విద్యుత్తు సిబ్బంది సహకారాలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

22న సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి - కడప



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కువైట్, యుఎఇ కమిటీ సభ్యులు

కువైట్ దస్మా ప్రాంతంలో ఈనెల 22న నిర్వహించబోయే సోషల్ మీడియా ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని వైసిపి కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి ఆదేశానుశారం కువైట్ పార్టీ సభ్యులు నాయని మహేష్ రెడ్డి, రమణ యాదవ్, మన్నూర్ చంద్రశేఖర్ రెడ్డి, మర్రి కళ్యాణ్ కోరారు. ఆదివారం వారు సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను యుఎఇలో కన్వీనర్ సయ్యద్ అక్రమ్, ప్రధాన సలహాదారులు ప్రసన్న సోమిరెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కువైట్ దస్మా ప్రాంతంలో ఉన్న కువైట్ టీచర్స్ సొసైటీ హాల్‌లో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సమావేశం ఉంటుందని తెలిపారు. ముఖ్య అతిథులుగా వైసిపి రాష్ట్ర సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ సజ్జల భార్గవ్ రెడ్డి, ఎపిఎన్ఆర్‌టిఎస్ అధ్యక్షులు, ఎన్ఆర్ఐ అఫైర్స్ ప్రభుత్వ సలహాదారులు మేడపాటి ఎస్ వెంకట్, ఎపి ఎస్-ఎస్‌డిసి ప్రభుత్వ సలహాదారులు చల్లా మధుసూదన్ రెడ్డి, గల్ఫ్ కన్వీనర్ బి.హెచ్. ఇలియాస్ పాల్గొంటారని చెప్పారు.

విశ్వకర్మల పాత్ర విశిష్టమైంది : వైవీయూ

ప్రజాశక్తి - కడప అర్బన్

మనిషికి అవసరమైన కనీస వసతులైన కూడు, గూడు, గుడ్డ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర విశిష్టమైందని యోగి వేమన విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రఘునాథ రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు జారీచేసిన సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం ఆదివారం బ్రౌన్‌శాస్త్రి సమావేశ మందిరంలో విశ్వకర్మ జయంతిని వృత్తి పనిముట్ల ప్రదర్శనను నిర్వహిం చారు. కార్యక్రమంలో వృత్తికళాకారుల్కెన ఆళ్ళగడ్డకు చెందిన శారదా శిల్పకళామందిర్ నిర్వాహకురాలు డి.భువనేశ్వరి, ధర్మపురి రామచంద్రాచారి, కనపర్తి రామచంద్రయాచారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం రంపం, మూలమట్టం, ఉలి, సుత్తి, బాడిసె తదితర పరికరాలతోపాటు వ్యాస పీఠం, మందసం, శ్రీకృష్ణుడు, శివపార్వతులు, మహాలక్ష్మి, సరస్వతి, రాఘవేంద్రస్వామి తదితర చెక్కబొమ్మలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ప్రేక్షకులకు కనువిందు చేశాయి. కార్యక్రమంలో గోపాల్, డాక్టర్ వెల్లాల వేంకటేశ్వరాచారి, భూపతి రాయల్, శ్యాం సుందర్ రెడ్డి, కొండూరు జనార్ధన రాజు, కరీముల్లా, కొత్తపల్లి రామాంజనేయులు, మురళి, శాంతారామ్, ఎస్.కె.ఆర్ అండ్ ఎస్.కె.ఆర్ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బాలవికాస్ పాఠశాల విద్యార్థులు, విశ్వవిద్యాలయ తెలుగుశాఖ పరిశోధక విద్యార్థులు, బ్రౌన్ గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తాలూకా సిఐకి సన్మానం

ప్రజాశక్తి- కడప



సిఐని సన్మానిస్తున్న దూరం రాజు

కడప నగరం తాలూకా పోలీస్ స్టేషన్ సిఐగా నూతన బాధ్యతలు చేపట్టిన పి.రాజ ను ఆదివారం 48 డివిజన్ బుడగజంగం కాలనీకి చెందిన బేడ బుడగజంగం సంక్షేమ సంఘం జిల్లా నాయకులు దూపం రాజు తన కార్యవర్గ సభ్యులతో కలిసి ఆయనను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూపం రాజు మాట్లాడుతూ తాలూకా పోలీస్‌స్టేషన్ పరిధిలో బుడగజంగం కాలనీలో నిరుపేదలు అయినందున ఎక్కువ శాతం విద్యకు దూరమైన వారు నిరక్ష రాస్యులున్నారని చెప్పారు. బాల బాలికలు విద్యావంతులు అయ్యేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. సమస్యలతో పేదలు స్టేషన్ కు వచ్చినప్పుడు ఇరువైపుల వారి సమస్యలు తెలుసుకుని న్యాయం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న విశ్వనాథరెడ్డి, హాజరైన నాయకులు

ఎమ్మెల్సీ 'డిసి'తో కలిసి పని చేయలేం
- అసమ్మతి నాయకుల వెల్లడి
- సమావేశానికి భారీ సంఖ్యలో హాజరైన నాయకులు

ప్రజాశక్తి-పోరుమామిళ్ల/ కాశినాయన

వచ్చే ఎన్నికలలో ఎమ్మెల్సీ డి.సి గోవిందరెడ్డితో ఎట్టి పరిస్థితులలో కలిసి పని చేయలేమని అసమ్మతి నేతలు పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఎమ్మెల్సీ స్వయానా తమ్ముడు, కాశినాయన మండల జడ్‌పిటిసి సత్యనారాయణరెడ్డి, వైఎస్ఆర్‌సిపి మండల కన్వీనర్ స్వయానా బామర్ది విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పోరుమామిళ్ల మండలంలోని రామిరెడ్డి కుంట సమీపంలోని విశ్వనాథరెడ్డి ఏస్టేట్ లో బద్వేల్ నియోజకవర్గంలోని ఏడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎమ్మెల్సీ వ్యతిరేకవర్గం భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ తీరు వల్ల నియోజకవర్గంలోని నేతలు, కార్యకర్తలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆరోపించారు. సిఎం జగన్మోహన్‌రెడ్డిపై ఉండే అభిమానంతో వైఎస్ఆర్‌సిపికి వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడటం లేదన్నారు. కొంతకాలంగా స్థానికంగా ఉన్న వైసిపి నేతలు కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారు. ఎమ్మెల్సీ వైసిపి నేతలను కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ ఆరోపించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని అసమ్మతి నేతలు నిర్ణయించుకున్నారు. వైసిపికి నాయకులకు ఎటువంటి కష్టాలొచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటామని సత్యనారాయణ రెడ్డి,విశ్వనాథరెడ్డి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మాజీ, ప్రస్తుత జడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

బ్రాహ్మణ సమాజ ఆణిముత్యం 'గానుగపెంట'

కడప అర్బన్ : బ్రాహ్మణ సమాజంలో ఆణిముత్యం భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు అని బ్రాహ్మణ సమైక్య గౌరవాధ్యక్షులు డాక్టర్ జి.గోపీనాథ్, అధ్యక్షులు జీవీ శివరావు, కార్యదర్శి మాచిరాజు రమణయ్య, శాస్త్రి మ్యాట్రి మోనియల్స్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస శాస్త్రి, అర్చక పురోహిత సంఘ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుధీర్ శర్మ ప్రశంసించారు. ఆదివారం నగరంలోని సంస్థ కార్యాలయంలో జిల్లా బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్వాన్ డాక్టర్ గానుగపెంట హనుమంతరావు 77 ఏళ్ల వయస్సులోనూ ఆటు సాహితీ సేవ, ఇటు సమాజసేవ ఒంటి చేత్తో చేస్తున్నారన్నారు. మహాకవయిత్రి మొల్లమాంబకు అఖండ కీర్తిని ఆర్జించి పెట్టిన సాహితీ కోవిదుడని కొనియాడారు. హనుమంతరావు జన్మదినం బ్రాహ్మణ సమాజానికే పెద్ద పర్వదినమని అభివర్ణించారు. అనంతరం రాష్ట్రస్థాయి బ్రాహ్మణ వధూవరుల వివాహ సమాచార పుస్తకం ఆవిష్కరించారు. అంతకుముందు హనుమంతరావును శాలువలు, కానుకలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘ నాయకులు ముని రామచంద్రరావు, శంకర నారాయణ, నరసింహారావు, ఉమా మహేశ్వరరావు, శ్రీమతి లక్ష్మీదేవి, బాలాజీ, నాగరాజు, పద్మావతి, శివశంకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొని గానుగపెంట హనుమంతరావు సేవలను ప్రస్తుతించారు. తనకు చేసిన సత్కారానికి కృతజ్ఞతలను తెలియజేశారు.

ప్లాస్టిక్ వినియోగం పెను ప్రమాదం

పోరుమామిళ్ల టౌన్ : ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి పెను ప్రమాదమని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదాపీర్, గ్రంథాలయ అధికారి ఆఫ్రిద్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని గ్రంథాలయంలో పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనార్థలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు, గ్లాస్‌లు, ప్లేట్లు, ఉపయోగించిన తరువాత వాటిని కాల్చివేయడం వల్ల ఏర్పడే కాలుష్యంతో దగ్గు, ఆయాసం, క్షయ తదితర రోగాలు వస్తాయన్నారు. ప్లాస్టిక్ కవర్లలోని మిగిలిన ఆహార పదార్థాలు తిన్న మూగ జీవులు అనారోగ్య నికి గురై చనిపోతున్నాయన్నారు. సెలవు దినాలాలో విద్యార్థులు గ్రంథాలయానికి వచ్చి అందుబాటులో ఉన్న పుస్తకాలను చదవాలన్నారు. 'వుయ్ లవ్ రీడింగ్' పట్ల ఆసక్తి పెంచుకొని మహానుభావుల జీవిత చరిత్రలు, కథలు, చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్ర విద్యార్థులకు పద్యాలు పాడి వినిపించి, వారిని ఉత్సాహపరిచారు.

పాత పెన్షన్‌ను మాత్రమే అంగీకరిస్తాం : యుటిఎఫ్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఉద్యోగ,ఉపాధ్యాయులు సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ఆగ మేఘాలపై జిపిఎస్ అనే దుర్మార్గపూరితమైన పెన్షన్ విధానాన్ని ఆర్డినెన్స్ రూపంలో తీసుకురావడానికి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు పేర్కొన్నారు. ఆదివారం కడప యుటిఎఫ్ భవన్ లో జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ అధ్యక్షతన జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తున్నప్పటికీ ప్రభుత్వం మాత్రం జిపిఎస్ విధానాన్ని అమలు పరచడానికి ఎందుకు అత్యుత్సాహం ప్రదర్శిస్తుందో సమాధానం చెప్పాలన్నారు. సిపిఎస్, జిపిఎస్ రెండూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు విరమణ అనంతరం తీవ్ర నష్టాన్ని చేకూరుస్తాయని పాత పెన్షన్ విధానం మాత్రమే ఆమోదయోగ్యంగా ఉంటుందని వారు తెలిపారు. ముఖ్యమంత్రి సైతం ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతి అని చెప్పుకుంటూ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను అవలంబించడం మంచిది కాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పాదయాత్రలో చెప్పిన మాటకనుగుణంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు కోరారు. ఉపాధ్యాయులపై మంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించి వారి సమస్యలను పరిష్కరించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు జీతాలు అందని పరిస్థితి ఉందని వారికి వెంటనే చెల్లించాలని, పెన్షనర్లకు డిఎ అరియర్స్ ఏక మొత్తంలోనే జమచేయాలని జిల్లా కౌన్సిల్ తీర్మానించిందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకపోతే ఉద్యమ కార్యాచరణ చేపడతామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, డి.సుజాత రాణి ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు చెన్నయ్య చెరుకూరి శ్రీనివాసులు, సి.వి.రమణ, చంద్ర ఓబుల్ రెడ్డి ,ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, రాష్ట్ర కౌన్సిలర్ రూతు ఆరోగ్య మేరీ, నాయకులు కరీముల్లా కిరణ్ కుమార్, ఈశ్వర రావు, వీరనారాయణ, శివకుమార్ రాజు, శశిధర్, శ్రీహరి, శ్రీకాంత్, నాగరాజు, దేవదత్తం, శివశంకర్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఎడిగా ఎం.కుళ్లాయప్ప



అట్లూరు : బద్వేల్ విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఆదివారం కుళ్లాయప్ప బాధ్యతలు స్వీకరించారు. బద్వేల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన రవిచంద్రశేఖర్ అనంతపురం జిల్లా ఉరవకొండకు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎడిని అట్లూరు ఎఇ విజయ్ కుమార్ పుష్ప గుచ్చాలతో స్వాగతించారు.

పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలి

ప్రజాశక్తి - కడప

ప్రజలు వినాయక చవితి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, కలెక్టర్ విజయ్‌రామరాజు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. పండుగలు, వేడుకలు.. మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతిబింబాలన్నారు. ఈ వినాయక చవితి రోజున ప్రతి ఒక్కరికీ విఘ్నాలను తొలగించి సంతోషాన్ని, ఆనందాన్ని అందించాలని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్ర భవిష్యత్తు కెసిఆర్‌కు తాకట్టు : పిసిసి

వేంపల్లె : ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర భవిష్య త్తును తెలంగాణ సిఎం కెసిఆర్‌కు తాకట్టు పెట్టా రని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం వేంపల్లెలో జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై ఆ పార్టీ నగర అధ్యక్షుడు విష్ణు ప్రీతమ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు బాబుతో తులసిరెడ్డి చర్చి ంచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నిర్మిస్తున్న పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులతో దిగువ ప్రాంతమైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎడారి అవుతుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులకు బచావత్, బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపుల్లేవన్నారు. కేంద్ర జల సంఘం, కృష్ణానది బోర్డు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజెట్ నోటిఫికేషన్‌లో అనుమతులు లేని ప్రాజెక్టుల జాబితాలో ఉన్నట్లు చెప్పారు. తెలుగుగంగ, గాలేరి-నగరి, హంద్రీనీవా, వెలిగొండ, ఎస్ఆర్‌బిసి, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు, కృష్ణా డెల్టాకు కృష్ణా నీరు అందక ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల ఎకరాల సాగు భూమి బీడు అవుతుందన్నారు. తెలంగాణలో నిర్మిస్తున్న ప్రాజెక్టులను నిలుపుదల చేయాలని ప్రతిపక్ష నాయకుని హోదాలో జగన్‌రెడ్డి 2016 మే16, 17, 18 తేదీల్లో కర్నూలులో మూడు రోజుల పాటు జలదీక్ష చేసినట్లు తులసిరెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి అయ్యాక పట్టించు కోనక పోవడం సిగ్గుచేటన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డాక్టర్ నాగార్జున, డివైఎఫ్ఐ నాయకులు

పర్యావరణాన్ని కాపాడుకుందాం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మట్టి వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠిద్దాం-పర్యావరణాన్ని కాపాడుకుందామని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు కమిటీ ఆధ్వర్యంలో నాగార్జున హాస్పిటల్లో ఆదివారం డాక్టర్ నాగార్జున, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవరాజ్ గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణానికి హానికరమైన ప్లాస్టిక్ ఆఫ్ ప్యారిస్ వాడకుండా అందరం మట్టి వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ప్రదీప్, శ్రీహరి, సత్య పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలు, మొక్కలను పంపిణీ చేస్తున్న కమిషనర్ జగన్నాథ్

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయితీ పరిధిలో 'మన ఊరి కోసం టీం', 'మల్లు ఫౌండేషన్' ఆధ్వర్యంలో ఆదివారం వంద మట్టి వినాయక విగ్రహాలను, 100 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లు గోపాల్రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగించి తయారు చేసే విగ్రహాలతో పర్యావరణం కలుషితం అవుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి విగ్రహాలను వాడాలని ప్రజల్లో చైతన్యం తేవడం కోసం యువకుల ప్రయత్నం హర్షించదగ్గ విషయమన్నారు. మల్లు ఫౌండేషన్, మన ఊరి కోసం టీం సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో మన ఊరి కోసం టీం సభ్యులు మల్లు నాగార్జునరెడ్డి, యుధిష్టర్, తులసిరెడ్డి, శ్రీనివాసులు, చంద్ర, శివ ప్రసాద్రెడ్డి, రాజారెడ్డి, రామాంజనేయరెడ్డి, రిషికేశవరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో చవితి సందడి

ప్రజాశక్తి - సింహాద్రిపురం

ఆది నాయకుడైన వినాయకుడి పండగ పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని మండపాల వద్ద సందడి నెలకొంది. సోమవారం వినాయక చవితి సందర్భంగా యువత పండుగ ఏర్పాట్లో నిమగ్న మయ్యారు. వినాయక విగ్రహాలను దూర ప్రాంతాల నుంచి కొని గోలు చేసి స్వగ్రామంలోని మండపాల వద్దకు చేర్చడంతోపాటు మండ పాన్ని ప్రత్యేక అలంకరణ చేశారు. విద్యుద్దీపాలతో మిరుమిట్లు గొలిపేలా ఏర్పాట్లు చేశారు. యువత, పిల్లల కోలాహలంతో గ్రామాల్లో సందడి నెలకొంది.



మాట్లాడుతున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబీవుల్లా

మినీ యువగళంలా ప్రవీణ్ పాదయాత్ర

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ప్రొద్దుటూరు టిడిపి ఇన్ఛార్జి ప్రవీణ్కుమార్రెడ్డి తిరుమలకు చేపట్టిన పాదయాత్ర మినీ యువగళంలా ఉందని మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ వైఎస్ జబీవుల్లా పేర్కొన్నారు. ఆదివారం మహమ్మదీయ కాలనీలోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా తమ నాయకుడు చంద్రబాబు కోసం తిరుమల పాదయాత్ర మొదలుపెట్టారన్నారు. అడుగడుగునా ప్రవీణ్కు జనం నీరాజనం పలుకు తున్నారన్నారు. పాదయాత్ర ముగియగానే నియోజకవర్గ వ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ప్రజా సమస్యలపై పోరాడతామన్నారు. రాబోవు ఎన్ని కల్లో టిడిపి అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పారు. కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ గౌస్, పాణ్యం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలి

ప్రజాశక్తి - చాపాడు

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ అసమర్థతను, చంద్రబాబుపై చేస్తున్న అసత్య ప్రచారంపై ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి సూచించారు. ఆదివారం మైదుకూరులో టిడిపి నాయకులు తలపెట్టిన 5వ రోజు రిలే నిరాహార దీక్షలో ఖాజీపేట మండల నాయకులు పాల్గొన్నారు. రిలే నిరాహారదీక్షలో నాయకులకు లింగారెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు ప్రతి గడపకు వెళ్లి వైసిపి అవినీతిని వివరించాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు సుబ్బారెడ్డి, బిసి నాయకులు మేకల బాబు, కౌన్సిలర్ రాధాకృష్ణ, లక్ష్మీరెడ్డి, జనసేన నాయకులు క్రిష్ణమూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ప్రొద్దుటూరు నియోజకవర్గం టిడిపి ఇన్ఛార్జి డాక్టర్ జివి ప్రవీణ్కుమార్రెడ్డి ఆదేశాల మేరకు కార్యాలయం వెలుపల దీక్ష చేపట్టారు. ప్రొద్దుటూరు మహిళా పట్టణ అధ్యక్షురాలు భోగాల లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో మెరువ నీలిమ వీరికి మద్దతుగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అబ్జర్వర్ ఎవిఆర్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసులు యాదవ్, ప్రొద్దుటూరు రూలర్ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జేబీవుల్లా, మాజీ మునిసిపల్ చైర్మన్ ఆసం రఘురాంరెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, కడప పార్లమెంట్ శిరిగిరెడ్డి నాగమునిరెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, 9వ వార్డు కరీముల్లా, శ్రీనివాసులు, 35 వార్డ్ నాగ సుబ్బ రాయుడు, నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

సైనిక్ స్కూల్గా నల్లపురెడ్డిపల్లె ఉన్నత పాఠశాల

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

కేంద్ర రక్షణశాఖ దేశవ్యాప్తంగా కొత్తగా 23 సైనిక్ స్కూళ్లను మంజూరు చేసింది. ఇందులో రాష్ట్రంలోని పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లె జడ్పి హైస్కూల్కు చోటు దక్కిందని పూర్వ విద్యార్థి వెంకట్రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేటు, రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా దశలవారీగా 100 సైనిక్ స్కూళ్లను ఏర్పాటు చేయాలని కేంద్రం విధాన నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు సైనిక్ స్కూల్స్ సొసైటీ దేశవ్యాప్తంగా 19 పాఠశాలలతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో నెల్లూరులోని అదానీ వరల్డ్ స్కూల్ ఉంది. ఇప్పుడు కొత్తగా మరో 23 స్కూళ్లను ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ ఆమోదముద్ర వేసినట్లు రక్షణశాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇంతకుముందు పూర్తి ప్రభుత్వ విధానంలో ఏర్పాటైన 33 సైనిక్ స్కూళ్లలో ఏపి నుంచి కోరుకొండ, కలికిరి స్కూళ్లున్నాయి. దీంతో రాష్ట్రానికి మొత్తం 4 స్కూళ్ల దక్కినట్లయింది.

పైడిపాలెం-మల్లెల కాలువలకు లీకులు

తెలికిలో కాలువలను తలపిస్తున్న రోడ్డు.. తరచూ ప్రమాదాలు



తెలికి గ్రామ రోడ్డుపై పారుతున్న నీరు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

మండలంలోని పైడిపాలెం ప్రాజెక్టు నుంచి మల్లెల కాలువకు లీకులు ఏర్పడడంతో నీరు వృథాగా పోతోంది. దాదాపు ఏడేళ్ల క్రితం పైడిపాలెం ప్రాజెక్టులో భాగంగా మల్లెల కాలువ, హిమకుంట్ల కాలువలను నిర్మించారు. అనతి కాలంలోనే ఆ కాలువలు లీకేజీ ఏర్పడ్డాయి. పైడిపాలెం ప్రాజెక్టు నుంచి మల్లెలకు వెళ్లే కాలువ తెలికి గ్రామ సమీపంలో లీకేజీలు ఏర్పడ్డాయి. ఈ పరిస్థితుల్లో నీరు గ్రామ వంకలు వెంబడి వస్తున్నాయి.

తెలికి గ్రామంలో కాలువలను తలపిస్తున్న రోడ్డు

తెలికి నుంచి జంగంరెడ్డిపల్లి వెళ్లే దారిలో కాలువ లీకేజీ నీరు రోడ్డు పైకి రావడంతో రోడ్డు కాలువలను తలపిస్తోంది. ఈ రెండు గ్రామాల మధ్య మూడు ప్రాంతాల్లో నీరు రోడ్డు వెంబడి పారుతోంది. ఇటీవల నీరు రోడ్డు మీద రావడంతో రోడ్డు పాచి పట్టి తంచూ ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ఈ మధ్య కాలంలో పులివెందులకు చెందిన వ్యక్తి ఈ ప్రాంతంలో కింద పడడంతో కాలు విరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ లీకేజీ మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం

పైడిపాలెం నుంచి మల్లెలకు వెళ్లే కాలువ తెలికి గ్రామ సమీపంలో లీకేజ్ని గుర్తించాం. ఈ లీకేజీ ప్రాంతాల్లో మరమ్మతుల చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపాం.

- శ్రీనివాస్, డిఇ, గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు

ఎస్జిఎఫ్ పోటీల్లో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

మండలస్థాయిలో జరిగిన ఎస్జిఎఫ్ క్రీడా పోటీల్లో లిటిల్ ఫ్లవర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా తెలిపారు. క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆదివారం కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా అభినందించారు. అండర్-14 విభాగం ఖోఖో పోటీల్లో అజ్బర్, కబడ్డీ విభాగంలో అబ్దుల్ వహబ్, యోగాలో సమీర్, ఆదిబా, టెన్నికాయిట్లో అఖీల్ అహమ్మద్, అన్వర్ బాషా ఎంపికైనట్లు చెప్పారు. అండర్-17 విభాగంలోని కబడ్డీలో మహమ్మద్ రియాన్, యోగాలో ఫైజా, జిక్రా సాల్వేహ, వినయ్కుమార్, అథ్లెట్స్ పరుగుపందెంలో మహమ్మద్, రియాన్ ప్రతిభ చూపినట్లు చెప్పారు. క్రీడాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు మండలస్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎదగాలని కోరారు. విద్యార్థులను అభినందించిన వారిలో పాఠశాల ప్రిన్సిపల్ ముబీనా, డైరెక్టర్ డాక్టర్ అన్వరులే హక్, పాఠశాల ఇన్ఛార్జి ఇక్బాల్బాషా, ఫిజికల్ డైరెక్టర్ జనార్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యార్థులు కూడా..

మండలస్థాయిలో జరిగిన క్రీడా పోటీల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఇ పాఠశాల కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాల క్రీడా ఫెడరేషన్ స్థాయిలో జరిగిన ఖోఖో అండర్-14 విభాగంలో 12 మంది, అండర్-17 విభాగంలో 9 మంది, కబడ్డీ అండర్-14 విభాగంలో ఇద్దరు, అండర్-17 విభాగంలో ఒకరు, త్రోబాల్ అండర్-14 విభాగంలో



విద్యార్థులతో కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా



విద్యార్థులతో కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి

బాలికలు 8 మంది, అండర్-17 విభాగంలో బాలికలు 10 మంది, డిస్కస్ అండర్-14 విభాగంలో ఇద్దరు, అండర్-17విభాగంలో ఇద్దరు, లాంగ్ జంప్ అండర్-14 విభాగంలో ఒకరు, షాట్ పుట్ అండర్-14 విభాగంలో ఇద్దరు, అండర్-17 విభాగంలో ఇద్దరు, 500 మీటర్లు అండర్-14 విభా గంలో ఇద్దరు, అండర్ -17 విభాగంలో ఒకరు నిలిచినట్లు చెప్పారు, 400 మీటర్స్ లో అండర్-17 విభాగంలో ఒకరు, 800 మీటర్స్ అండర్-14 విభాగంలో ఇద్దరు, అండర్-17 విభాగంలో ఇద్దరు, 1500 మీటర్స్ అం డర్-14 విభాగంలో ఇద్దరు, అండర్-17 విభాగంలో ఒకరు, 600 మీటర్ అండర్-14 విభాగంలో నలుగురు, 3000 మీటర్ అండర్-17 విభాగంలో ఇద్దరు, జావలిన్ త్రో అండర్-17 విభాగంలో ఇద్దరు విద్యా ర్థులు, బ్యాడ్మింటన్ అండర్-17 విభాగంలో ఇద్దరు, అండర్-14 విభా గంలో ఇద్దరు తమ ప్రతిభను చాటినట్లు వివరించారు. ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి, పాఠశాల డైరెక్టర్ చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

రూ.17 లక్షలతో కల్వర్టు నిర్మాణం



కల్వర్టును ప్రారంభిస్తున్న ఎంపిపి, నాయకులు

ప్రజాశక్తి - చాపాడు

మండల పరిధిలోని పల్లవులు చెరువుపై రూ.17 లక్షలతో నిర్మించిన కల్వర్టును ఆదివారం ఎంపిపి లక్ష్మయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుపై నుండి పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి గ్రామస్తుల అభ్యర్థన మేరకు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి సహకారంతో కల్వర్టు నిర్మించామన్నారు. అలాగే చెరువు కట్టపైకి పంట పొలాలకు వెళ్లేందుకు రూ.5 లక్షలతో గ్రావెల్ రోడ్డును ఏర్పాటు చేశామన్నారు. గతంలో కల్వర్టు లేకపోవడంతో రైతులు నాగులపల్లి మీదుగా పంట పొలాలకు వెళ్లే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం సమస్యను పరిష్కారించామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ శ్రీధర్ నాయుడు, కెసి కెనాల్ ఎఇ జాన్సన్, వైసిపి మండల కన్వీనర్ రాజశేఖర్రెడ్డి, వైస్ ఎంపిపి సుందరమ్మ, వైసిపి నాయకులు రమణయ్య, సర్పంచు ప్రసాద్, మనోహర్, జయరామిరెడ్డి, సివి సుబ్బారెడ్డి, ఓబుళరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మహేశ్వర్రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాణి, సచివాలయ సిబ్బంది, నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పిబిసి కెనాల్ నిర్వహణపై నిర్లక్ష్యం


గురిజాల సమీపంలోని అక్విడెట్ వద్ద ఏర్పడిన పెద్ద రంధ్రం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పులివెందుల నియోజవర్గానికి ప్రధాన సాగునీటి వనరైన పులివెందుల బ్రాంచ్ కెనాల్(పిబిసి) నిర్వహణపై నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కెనాల్ పరిధిలో నియోజవర్గంలోని పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వేముల, లింగాల, వేంపల్లి మండలాల్లోని 55,580 ఎకరాల ఆయికట్టు సాగునీరు అందించాల్సింది. ప్రధానంగా అనంతపురం జిల్లాలోని కల్లూరు, సింగవరం, కడప జిల్లాలోని తొండూరు, బలపనూరు డిస్ట్రిబ్యూటర్లతోపాటు కామసముద్రం చెరువు అనంతరం మరో 30 చిన్న డిస్ట్రిబ్యూటర్ల నుంచి సాగునీటిని ఆయకట్టు భూమికి చేరేలా రూపకల్పన చేశారు. అయితే గత రెండేళ్ల నుంచి ప్రధాన కాలువలలో మట్టి, కంప చెట్లు, పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి నీరు సరఫరాకు ప్రధాన అడ్డంకిగా మారాయి. నియోజవర్గానికి సాగునీరు అందించడానికి పార్నపల్లి వద్ద దాదాపు 10 టిఎంసి సామర్థ్యం కలిగిన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, అలాగే పైడిపాలెం జలాశయం నుంచి ఆరు టిఎంసి సామర్థ్యం గల రిజర్వాయర్లు ఉన్నాయి. ఈ రిజర్వాయర్ల నుంచి నియోజవర్గంలోని చక్రాయపేట మండలం మినహా అన్ని మండలాలకు సాగునీరు అందిస్తున్నారు.

అక్విడెట్కు భారీ రంధ్రం

తొండూరు డిస్ట్రిబ్యూటర్ పరిధిలోని గురిజాల సమీపంలో ఏర్పాటు చేసిన అక్విడెట్ (బ్రిడ్జి)కు భారీ రంధ్రం పడటంతో నీరు వృథా అవుతోంది. గతేడాది నుంచి అక్విడెట్కు మరమ్మతులు చేపట్టలేదు. అధికారులు పలుమార్లు పరిశీలించినా ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. ఈ అక్విడెట్ దాదాపు 300 మీటర్ల మేరకు ఉంది. దీనిలో సైతం పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి నీటి సరఫరాకు అవరోధం కలుగుతోంది. గడిచిన మూడేళ్ల నుంచి వర్షాలు సమృద్ధిగా కురవడంతో జలాశయాల్లో నీరు పుష్కలం ఉంది. నీళ్ల పుష్కలంగా ఉన్నప్పటికీ కాలువల నిర్వహణ సక్రమంగా లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని కాలువల్లోని పిచ్చి మొక్కలు తొలగించడంతోపాటు, అక్విడెట్ మరమతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



అక్విడెట్కు ఏర్పడిన భారీ రంధ్రం, కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు, కంపచెట్లు

త్వరలోనే మరమ్మతులు చేపడతాం

గురిజాల సమీపంలోని అక్విడెట్ మరమ్మతుకు గురైన విషయం మా దృష్టికి వచ్చింది. పనులను త్వరలోనే చేపడతాం. ఇందుకు సంబంధించి అంచనా నివేదించాం. త్వరలోనే టెండర్లు పిలిచి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే కాలంలోని పిచ్చి మొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

- రాజశేఖర్, ఇఇ, పులివెందుల బ్రాంచ్ కెనాల్

విప్లవ సాంస్కృతిక ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన గద్దర్



గద్దర్ పాటలను వినిపిస్తున్న ప్రజా కళామండలి సభ్యులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

విప్లవోద్యమంలో భాగంగా జరిగిన విప్లవ సంస్కృతిక ఉద్యమ చరిత్రను మలుపుతిప్పిన వ్యక్తి గద్దర్ అని విరసం మాజీ అధ్యక్షుడు సిఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం ప్రొద్దుటూరులో గద్దర్ సంస్మరణ సభను స్థానిక మార్కెట్ యార్డులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు కవి మహమూద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ కొండపల్లి సీతారామయ్య నేతృత్వంలో జన నాట్య మండలి పురుడు పోసుకుందన్నారు. జననాట్యమండలిలో విఠల్ అనే గాయకుడు గద్దర్గా మారడం వెనక విప్లవోద్యమ కృషి ఉందన్నారు. పాటను ఆయుధంగా తీసుకోవాలని పిలుపునిచ్చిన వ్యక్తి కొండపల్లి సీతారామయ్య అన్నారు. సిపిఎం కార్యదర్శి సత్యం మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్ను తెలుగు సమాజం ఎన్నటికీ మర్చిపోలేదన్నారు. బిఎస్పి కార్యదర్శి జయరాం తన పాటతో గద్దర్కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాభూమి సంధ్యక్క జననాట్యమండలిలో ఉన్నప్పుడు గద్దర్తో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ప్రజా కళామండలి జాన్రాణి, నాగేశ్వరరావు బృందం గద్దర్ పాటలను పాడి సభికుల్లో ఉత్తేజాన్ని నింపారు. కార్యక్రమంలో విరసం వరలక్ష్మీ, పికెఎం జిల్లా కన్వీనర్ శ్రీను, పల్లవోలు రమణ, వడ్ల లక్ష్మీదేవి, హరిత, ఎల్లయ్య పాల్గొన్నారు.

వైభవం.. విశ్వకర్మ జయంతి మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం : మండలం కేంద్రంలోని ఆంధ్ర, కర్ణాటక విశ్వబ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రంలో ఆదివారం స్థానిక విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో గాయత్రి సమేత విశ్వకర్మ భగవానుని జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, కలశోత్సవం, హోమం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రుంజ వాయిద్యం అక్కడున్న వారందరినీ ఆకర్షించడం విశేషం. అన్నదానం ఏర్పాటు చేశారు.

జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

బాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా ముగిశాయి. ఈ పోటీలకు జిల్లా నలు మూలల నుండి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. 14ఏళ్లలోపు బాలబాలికలకు 60మీ, 600మీ, కిడ్స్ జావెలిన్, లాంగ్జంప్ హైజంప్, 16 ఏళ్లలోపు బాల బాలికలకు 100మీ, 300మీ, 800మీ. షార్ట్ఫుట్ డిస్కస్త్రో, జావెలిన్ త్రో, లాంగ్జంప్, హైజంప్, 18ఏళ్లలోపు బాలబాలికలకు 100మీ, 200మీ, 400మీ, 800మీ, 1500మీ, షాట్ఫుట్ డిస్కస్త్రో జావెలిన్త్రో, లాంగ్జంప్, హైజంప్, 20ఏళ్లలోపు మహిళలు, పురుషులకు 100మీ, 200మీ, 400మీ, 800మీ, 1500మీ షార్ట్ఫుట్, డిస్కస్త్రో జావెలిన్త్రో, లాంగ్జంప్, హైజంప్ 23ఏళ్లలోపు వారికి 100మీ, 200మీ, 400మీ, 800మీ, 1500మీ. షార్ట్ఫుట్ డిస్కస్త్రో, జావె లిన్త్రో, లాంగ్జంప్, హైజంప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతిభ కనబరచిన వారు ఈ నెల 20 నుండి 23వ తేదీవరకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా ప్రాంగణం గుంటూరులో జరుగబోయే ఎపిస్టేట్ జూని యర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్లో పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ఈ క్రీడలలో గెలపొందిన వారికి ప్రశంశాపత్రాలు అందజేశారు. వ్యాయామ సంచాలకులు బనగానపల్లి బాషా, నరేస్, డిఎవిబి లక్ష్మినాగేశ్వరరావు, రాజశేఖర్, అహ్మర్బాషా పాల్గొన్నారు.



లాంగ్జంప్ చేస్తున్న క్రీడాకారుడు

దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తాము ఉమ్రా నుండి దొంగగా బంగారు తెచ్చామని, పోలీసులు కేసు నమోదు చేశారని, దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అల్ నూర్ ట్రావెల్స్ అధినేత చాంద్బాషా హెచ్చరించారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 10న ఉమ్రా యాత్ర ముగించుకుని హైదరాబాద్ విమానాశ్రయానికి చేరుకోగా అక్కడ కస్టమ్స్ అధికారులు తన లగేజిని చెక్ చేశారన్నారు. తన వద్ద ఉన్న ఆరు మెడలో గొలుసులకు పన్ను కట్టి రసీదు తీసుకోవాలని అధికారులు చెప్పగా, ఒక లక్ష 38 వేల రూపాయలు చెల్లించి బయటికి వచ్చానన్నారు నాతో పాటు 20 మంది ఉమ్రా యాత్రికులు చెకింగ్ అనంతరం బయటకు వచ్చామన్నారు. తన సోదరుడి కుమారుడు మమ్ములను విమానాశ్రయం నుండి ప్రొద్దుటూరుకు తీసుకుపోవడానికి బస్సు తీసుకొని విమానాశ్రయం చేరుకున్నారన్నారు. తాను వాష్ రూమ్కు వెళ్లే క్రమంలో తన అన్న కొడుకు దగ్గర ఆరు మెడలో గొలుసులు ఉంచి వెళ్లానన్నారు. అక్కడ పోలీ సులు చెకింగ్ చేస్తున్న క్రమంలో ఒక వ్యక్తి దగ్గర 600 గ్రాములు బంగారు స్వాధీనం చేసుకొని అక్కడే ఉన్న తమ సోదరుని కుమారుడును కూడా తనిఖీ చేశారు. అతని వద్ద ఆరు బంగారు గొలుసులు ఉన్నాయని పోలీసుస్టేషన్కు తీసుకెళ్లారన్నారు. విషయం తెలుసుకున్న తాను వెంటనే పోలీసులకు తాను చెల్లించిన పన్ను రసీదును చూపించామన్నారు. తక్షణమే పోలీసులు తమను పంపించేశారన్నారు. తమపై ఎలాంటి కేసులు, ఎఫ్ఐఆర్ కానీ నమోదు కాలేదన్నారు.



మాట్లాడుతున్న చాంద్బాషా



టిడిపిలో చేరినవారితో బీటెక్ రవి, ఆర్.శ్రీనివాసరెడ్డి

పలువురు టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

స్థానిక నగరిగుట్ట ప్రాంతానికి చెందిన సాతుపాటి శీనుతోపాటు 50 మంది యువకులు బీటెక్ రవి ఆధ్వర్యంలో ఆదివారం టిడిపిలో చేరారు. వీరిని ఆర్.శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు. అనంతరం బీటెక్ రవి మాట్లాడుతూ చంద్రబాబు జైల్లో ఉన్నా కూడా స్వచ్ఛందంగా పులివెందుల నుండి తాము సైతం బాబు కోసం అంటూ ఇంతమంది యువకులు టిడిపిలో చేరడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. జగన్రెడ్డి సొంత నియోజకవర్గంలో పరిస్థితులు ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పరిస్థితి ఎలా ఉంటుందో ఆలోచించండని ఆయన తెలిపారు. పులివెందులలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు ఆర్.శ్రీనివాసరెడ్డి సంఘీభావం తెలిపారు.

విద్యార్థులకు చిరుధాన్యాలపై అవగాహన

పులివెందుల రూరల్ : పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాలలో ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన స్థిరంమైన అభివృద్ధి, లక్ష్యాలు అనే అంశంలో భాగంగా ఫాదర్ అమలు ఆరోక్యరాజ్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. మూడు రోజులుగా మిల్లెట్ ఆహారం, ఫుడ్ ఫెస్టివల్, మిల్లెట్స్ ప్రదర్శన, అవగాహన సదస్సు నిర్వహించారు.



చిరుధాన్యాల స్టాల్స్ ఏర్పాటు చేసిన విద్యార్థులు

ఉపాధ్యాయులకు సన్మానం

నందలూరు : ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల పదోన్నతిలో భాగంగా మండలంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తూ ఉన్నత పాఠశాలకు పదోన్నతి పొంది బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎన్.శామ్యూల్, జి.నిత్యపూజయ్యలను యుటిఎఫ్ నందలూరు మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఒలు ఎల్.నాగయ్య, సిఆర్ అనంత క్రిష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

కుమారుల అనారోగ్యంతో కలత చెంది వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కుమారుల ఆరోగ్య విషయమై కలత చెంది మొడంపల్లికు చెందిన పోతినేని ప్రసాద్(32)స్థానిక ఆటోనగర్ సమీపంలోని ప్లాట్లలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానిక అర్బన్ పరిధిలోని నడింపల్లిలో నివాసముంటున్న పోతినేని ప్రసాద్, అనితకు ముగ్గురు సంతానం. పెద్ద కుమారుడు పుట్టుకతోనే పోలియో వచ్చి కాళ్లచేతులు సచ్చుపడ్డాయి. మంచంలోనే ఉంటున్నాడు. పలు ఆస్పత్రులు తిప్పినా ఫలితంలేదు. ఈ పరిస్థితుల్లో ఇటీవల చిన్న కుమారుడు వెంకట దినేశ్వర్ ఆరోగ్యం కూడా సరిగా లేక స్థానిక ఆస్పత్రుల్లో చూపించగా గుండెకు రంధ్రాలున్నాయని, ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. అప్పటినుండి ప్రసాద్ బాధపడుతూ మనస్థాపంతో శనివారం రాత్రి స్థానిక రూరల్ పరిధిలోని ఆటోనగర్ పక్కన ఖాళీ ప్లాట్లలో చెట్టుకు చీరతో ఉరివేసుకొని మృతి చెందాడు. మృతుడి తండ్రి లక్షు మ య్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న ప్రసాద్